# సూర్య


నేటి దినపత్రిక


www.suryaa.com

18 వ వసంతంలోకి

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

బుధవారం 23 అక్టోబర్ 2024





## జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలని : కలెక్టర్ రాహుల్ రాజ్

కొల్చారం మండలం రంగంపేట ప్రాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

- ధాన్యం కొనుగోలు జిల్లా యంత్రాంగం మీకు అండగా ఉంది.
- వాతావరణ సమతుల్యతను దృష్టిలో ఉంచుకొని టార్పలిన్స్ అందుబాటులో ఉంచుకోవాలి
- నాణ్యమైన మద్దతు ధర కల్పించడానికి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు జిల్లా కలెక్టర్
- దళారులు నమ్మి మోసపోవద్దు
- ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి కలెక్టర్
- వరి ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలి
- జిల్లా వ్యాప్తంగా 497 కొనుగోలు కేంద్రాలు
- ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలిలి
- గ్రేడ్ ఏ సన్న రకానికి రకానికి రూ.2,320లి
- బోనస్-500
- దొడ్డు రకానికి రూ.2300





మిగతా 4లో

## నిఘానేత్రాల పనితీరుతో ఉద్యోగుల కార్యాలయ సమయపాలనలో సమూల మార్పులు





ప్రజలకు అత్యంత చేరువలో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు మెదక్ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయం మొదలు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రాథమికలిఆరోగ్య కేంద్రాల్లో, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో ఏరియా ఆసుపత్రులలో జిల్లావ్యాప్తంగా 160 సీసీటీవీ కెమెరాల ఏర్పాటు . ప్రభుత్వ అధికారులు సిబ్బంది.పనితీరును అంచనాలివేయడానికి , ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా సీ. సీటీవీ కెమెరా ల ద్వారా పగడ్బందీగా చర్యలు సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో వివిధ శాఖల ప్రభుత్వ కార్యాలయాలను పరిశీలించిన కలెక్టర్

మిగతా 8లో

## కలెక్టర్ వల్లూరు క్రాంతిని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ సర్పంచ్ చిట్ల సత్యనారాయణ

జిన్నారం మేజర్ న్యూస్:జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతిని జిన్నారం మండలం కాజిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ చిట్ల సత్యనారాయణ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.గతంలో కాజిపల్లి గ్రామపంచాయతీ పర్యటించిన సందర్భాన్ని పురస్కరించుకొని మాజీ సర్పంచ్ చిట్ల సత్యనారాయణ కలెక్టర్ వల్లూరు క్రాంతికి జ్ఞాపికను బహుకరించారు. గ్రామ పంచాయతీలో పర్యటించి అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు.



## ప్రవేట్ విద్యా సంస్థల ఉపాధ్యాయులతో ముఖ ముఖి...



- ఓటు సేవ చేసే మీ సేవకుడిగా ఉండే నాకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించగలరు. - ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడి యాదగిరి శేఖర్ రావు.

మిగతా 8లో

## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలుచేస్తుంది

- తడిసిన ధాన్యంపై అధికారులు నివేదికలు సిద్ధం చేస్తున్నారు
- అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యంపై రైతులు దిగులు చెందద్దు
- మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్

మెదక్ ప్రతినిధి మేజర్ న్యూస్ . జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల కారణంగా రైతులు పండించిన ధాన్యం పూర్తిగా తడిసిందని... అట్టి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మంగళవారం అన్నారు. మెదక్ జిల్లాలో ఎంత మేరా ధాన్యం తడిసిందో వ్యవసాయశాఖ అధికారులు నివేదికలను సిద్ధం చేస్తున్నారని, అట్టి నివేధికలను ప్రభుత్వానికి అందజేస్తామని పేర్కోన్నారు. అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యంపై రైతులు ఎవరు కూడా దిగులు చెందవద్దని ఆయన సూచించారు.



# చేతనైతే మల్లన్న సాగర్ భూ నిర్వాసితులకు రూ.12 లక్షలు ఇవ్వండి

## - 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ప్యాకేజీ అందించాలి - ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి డిమాండ్



గజ్వేల్ మేజర్ న్యూస్ : మీకు చేతనైతే నిర్వాసితులకు రెట్టింపు నష్టపరిహారం ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ బాధ్యులు ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన గజ్వేల్ పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో వమాట్లాడారు. మూసీ నది పర్వత ప్రాంతంలో గత 45 సంవత్సరాలుగా నివాసముంటున్న ప్రజలను హైడ్రా పేరుతో పేదల ఇండ్లను నిర్దాక్షంగా రేవంత్ రెడ్డి సర్కార్ కూలుస్తుందని మండిపడ్డారు. మూసి బాధితులకు హైదరాబాదులోని గచ్చిబౌలి లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వడంతో పాటు నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. హైదరాబాదులో హైడ్రా పేరుతో ఇండ్లు కులుస్తున్న బాధితుల కోసం మల్లన్న సాగర్ భూ నిర్వాసితులకు అందించిన విధంగా ప్యాకేజీలు, నష్టపరిహారాలతో పాటు కట్టించిన ఇండ్లను, ప్లాట్లను హైడ్రా బాధితులకు ఇవ్వాలని గజ్వేల్ లో విలేకరుల సమావేశంలో హరీష్ రావు చెప్పడం జరిగిందన్నారు. నష్టపరిహారం చెల్లించకుండానే హైదరాబాద్ లో నిర్దాక్షణంగా ఇండ్లను కూల్చడం ఏంటని ప్రశ్నించారు. మల్లన్న సాగర్ భూ నిర్వాసితుల కోసం గతంలోని కేసీఆర్ ప్రభుత్వం ఒక కుటుంబంలో నలుగురు అన్నదమ్ములు ఉన్న, అక్క చెల్లెల్లు ఉన్న , 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి 250 గజాల ఖాళీ స్థలం తో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి తాళాలు నిర్వాసితులకు అప్పగించడం జరిగిందన్నారు. అంతేకాకుండా రూ.7 లక్షల ప్యాకేజీ కింద ఇవ్వడం జరిగిందని, అదనపు ఖర్చుల కోసం రూ 50 వేల నగదు కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఖాళీ స్థలం ఉండి సొంతంగా ఇల్లు నిర్మించుకున్న వారికి రూ .5 లక్షల నాలుగు వేల చొప్పున ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. మొత్తంగా చూస్తే ఒక్కరికి 250 గజాల ప్లాటుతో పాటు 12 లక్షల 54 వేల రూపాయలను గతంలోని కేసీఆర్ ప్రభుత్వం నిర్వహితులకు ఇవ్వడం జరిగిందన్నారు. అంతేకాకుండా భూములు కోల్పోయిన వారికి 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ఆస్తుల విలువలను కూడా అప్పటి కేసీఆర్ ప్రభుత్వం నిర్వాసితులకు ఇవ్వడం జరిగిందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ప్యాకేజీలను, ప్లాట్లను, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను, ఇచ్చిన తర్వాతనే నిర్వాసితులను ఖాళీ చేయించడం జరిగిందని స్పష్టం చేశారు. గజ్వేల్ కు కూతవేటు దూరంలో అన్ని వసతులతో కూడిన ఆర్ అండ్ ఆర్ కాలనీని నిర్మాణం చేసిన ఘనత గత కెసిఆర్ ప్రభుత్వానిదిని అన్నారు. అప్పటి పిసిసి ప్రెసిడెంట్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వంటేరు ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో ఏటిగడ్డ కిష్టాపూర్ లో నిర్వహించిన నిరాహార దీక్షలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రూ .12 లక్షల ఇస్తామని దీక్ష సాక్షిగా రేవంత్ రెడ్డి నిర్వాసితులకు అప్పుడు చెప్పారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చినందువల్ల మల్లన్న సాగర్ భూ నిర్వాసితుల కోసం రేవంత్ రెడ్డి 6 లక్షలకు బదులు 12 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ప్యాకేజీ ఇవ్వాలని అన్నారు. మాట ఇచ్చిన రేవంత్ కనీసం మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్ నిర్వాసితుల కోసం ఒక్కరోజు కూడా రివ్యూ మీటింగ్ పెట్టలేదని, కనీసం వారిని పట్టించుకోలేదని విమర్శించారు. అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్న పెండింగ్ లో ఉన్న మల్లన్న సాగర్ నిర్వాసితుల నిధులు ఎందుకు విడుదల చేయడం లేదని ప్రశ్నించారు. కొంతమంది కాంగ్రెస్ పార్టీ దుర్మార్గులు, బ్రోకర్లు ,మల్లన్న సాగర్ ప్రజలను మభ్యపెడుతూ వారి రాజకీయ లబ్ధి కోసం మల్లన్న సాగర్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ కపట ప్రేమ చూపిస్తున్నారని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నిర్వాసితులకు రూ .12 లక్షలు ఇవ్వాలని వంటేరు ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు. రాజకీయ లబ్ధి కోసం కొంతమంది కాంగ్రెస్ దుర్మార్గులు బ్రోకర్లు చేస్తున్న పనులను సహించేది లేదని హెచ్చరించారు. 65 సంవత్సరాలు నిండిన వారికి కూడా ప్యాకేజీలు గత ప్రభుత్వం ఇచ్చిందని, కానీ కొంతమంది నాయకులు కోర్టుకు వెళ్లడంతో ప్యాకేజీలు ఆగాయని అన్నారు. వారికి కూడా ప్యాకేజీలు ఇవ్వాలని సూచించడంతో ఇప్పటికైనా 65 సంవత్సరాలు నిండిన వారికి ప్యాకేజీ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సీఎం రేవంత్ రెడ్డిని వంటేరు ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు. అబద్ధపు అసత్యపు మాటలు మాట్లాడుతూ మల్లన్న సాగర్ ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్ బ్రోకర్లను దుర్మార్గులు తమ పద్ధతి మార్చుకోవాలని వంటేరు ప్రతాపరెడ్డి వారిని హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ మల్లన్న సాగర్ ముంపు గ్రామాల ప్రజల పక్షాన ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, గజ్వేల్ మండల పార్టీ అధ్యక్షుడు బండే మధు, గజ్వేల్ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య, నాయకులు మల్లేశం, అహ్మద్, కరీం, జోడు ప్రకాష్, డాకని బిక్షపతి, కనకరాజు, నరేష్ తదితరులు ఉన్నారు

# ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా జగ్గయ్య గారి శేఖర్ గుప్త ఏకగ్రీవం

## పట్టణ శాఖ అధ్యక్షుడిగా అత్తెల్లి శ్రీనివాస్ గుప్త



గజ్వేల్ మేజర్ న్యూస్ :గజ్వేల్ మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా జగ్గయ్యగారి శేఖర్ గుప్త ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే పట్టణ శాఖ అధ్యక్షులుగా అత్తెల్లి శ్రీనివాస్ గుప్త ఎన్నిక కాగా, ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నేతలు గంప శ్రీనివాస్ గుప్త, అయిత రత్నాకర్ గుప్త, జిల్లా అధ్యక్షులు కాచం నవీన్ గుప్త, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ గజ్వేల్ మండల, పట్టణ శాఖ ఆర్యవైశ్య మహాసభ ఎన్నికలు ఏకగ్రీవం అవడం సంతోషంగా ఉందని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఆర్యవైశ్యులు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎదగాలని ఆకాంక్షించారు. అయితే నూతనంగా ఎన్నికైన కార్యవర్గాలు గజ్వేల్ పేద ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కృషి చేయడంతో పాటు పదవులకు వన్నె తేవాలని ఆకాంక్షించారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని స్పష్టం చేయగా, తమపై నమ్మకం ఉంచి మండల, పట్టణ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన ఆర్యవైశ్యులకు అధ్యక్షులు జగ్గయ్య గారి శేఖర్ గుప్త, అత్తెల్లి శ్రీనివాస్ గుప్త కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ మంకాల శ్రీనివాస్ గుప్త, సముద్రాల హరినాథ్ గుప్త, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు రావికంటి చంద్ర శేఖర్ గుప్త పాల్గొన్నారు. గజ్వేల్ మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడుగా జగ్గయ్యగారి శేఖర్ గుప్త, ఉపాధ్యక్షుడు మల్యాల వెంకటేశం గుప్త, ప్రధాన కార్యదర్శిగా సూర ఆంజనేయులు గుప్త, కోశాధికారి గంగిశెట్టి వెంకటేశం గుప్తలతో పాటు పలువురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. అలాగే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ అధ్యక్షుడుగా అత్తెల్లి శ్రీనివాస్ గుప్త, ఉపాధ్యక్షుడుగా అయిత సత్యనారాయణ గుప్త, ప్రధాన కార్యదర్శి కొండపాక శ్రీనివాస్ గుప్త, కోశాధికారి కొమురవెల్లి రమేష్ గుప్త ఎన్నిక కయ్యారు. సలహాదారులు, సీనియర్ నాయకులు సిద్ది బిక్షపతి గుప్త, అత్తెల్లి లక్ష్మయ్య గుప్త, మరుమాముల ఓంకార్ గుప్త, మహంకాళి శ్రీనివాస్ గుప్త, కొమురవెల్లి శంకరయ్య గుప్త, భద్రయ్య గుప్త, కైలాస ప్రశాంత్ గుప్త, ఉమేష్ గుప్త, సంతోష్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# తడిచిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేయాలి మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్: నారాయణఖేడ్ నియోజకవర్గంలోని పలు మండలాలు గ్రామాలలో ఇటీవల వరి ధ్యానం కోసి ఆరబెట్టే సమయంలో అకాలంగా కురిసిన వర్షానికి వరి ధాన్యం తడిసిపోయింది అని ఈ తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేయాలని మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ప్రభుత్వానికి మరియు అధికారులకు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్ మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ అలీ తాజా మాజీ ఎంపీపీ మహిపాల్ రెడ్డి మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్ మాజీ ఉపసర్పంచ్ సాయిలు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు ,

# కుటుంబ కలహాలతో యువకుడు ఆత్మహత్యాయత్నం



మేజర్ న్యూస్,నంగునూర్: నేను చనిపోతున్న అంటూ పురుగుల మందు తాగిన వీడియోను స్నేహితులకు వాట్సాప్ లో పంపిన యువకుడు అడవిలో అపస్మారక స్థితికి చేరుకున్నాడు. ఈ విషయాన్ని అతని మిత్రులు రాజగోపాలపేట ఎస్సై ఆసిఫ్ కు తెలుపగా వెంటనే స్పందించిన ఆయన హుటాహుటిన 108 కి సమాచారం అందించి అతని ఫోన్ ట్రేస్ చేసి 20 నిమిషాల్లో పట్టుకొని మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి తరలించారు ఈ ఘటన మండల పరిధి బద్దిపడగలో మంగళవారం జరిగింది. సిద్దన్నపేట గ్రామానికి చెందిన ఖానాపురం సాయి కుటుంబ కలహాలతో ఈ ఘాతుకానికి పాల్పడినట్లు సమాచారం.

# మద్దూర్ పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం



మద్దూరు/మేజర్ న్యూస్: అమరవీరుల సంస్మరణ దినోత్సవన్ని పురస్కరించుకొని మద్దూర్ పోలీస్ స్టేషన్లో ఎస్సై షేక్ మహబూబ్ తమ సిబ్బందితో కలిసి ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు పోలీసులు నిర్వహిస్తున్న విధుల గురించి పోలీస్ స్టేషన్ ఫంక్షన్ హౌస్ ఆఫీసర్ రూమ్, రైటర్ రూమ్ లాకప్ రిసెప్షన్ పోలీస్ ఉపయోగిస్తున్న ఆయుధాల గురించి నూతన చట్టాల గురించి టెక్నాల గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఎస్సై షేక్ మహబూబ్ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేని పని ఆడారు. ప్రజల కోసం నిత్యం సేవలందిస్తూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరులను స్మరించుకోవడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు చట్టాన్ని గౌరవించి పోలీస్ నియమా నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ని విమర్శించే స్థాయి ప్రతాపరెడ్డికి లేదు

## వార్డు మెంబర్ గా గెలవని ముఖ్యమంత్రిపై మాట్లాడడం సిగ్గుచేటు



గజ్వేల్ మేజర్ న్యూస్ :సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి ప్రతాప్ రెడ్డిది కాదని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం ప్రతాప్ రెడ్డి ప్రెస్ మీట్ కు కౌంటర్ ఇస్తూ వీడియోతో మాట్లాడారు. కనీసం వార్డు మెంబర్ కూడా గెలవని ప్రతాపరెడ్డి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. జెడ్పిటిసి నుంచి మొదలైన తన రాజకీయ ప్రస్థానం ఎమ్మెల్సీ, మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది ముఖ్యమంత్రి అయ్యారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం మల్లన్న సాగర్, కొండపోచమ్మ భూ నిర్వాసితులను అన్ని విధాలుగా ఆదుకున్నట్లయితే కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి రూ.12 లక్షలు ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను పోల్చడం లేదని, జన్వాడలోని కేటీఆర్ ఫామ్ హౌస్, అసిఫ్ నగర్ లో ఉన్న హరీష్ రావు ల ఎక్కడ కూరుస్తారనే భయంతో పేదల పేరుతో డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. నిర్వాసితులకు ఏడు లక్షల ప్యాకేజీ తో పాటు దారి ఖర్చులకు రూ.50 వేలు ఇచ్చినట్లయితే వారు ఆందోళనకు ఎందుకు దిగుతారని ఎదురు ప్రశ్న వేశారు. కొంతమంది కాంగ్రెస్ బ్రోకర్లు మల్లన్న సాగర్, కొండపోచమ్మ రిజర్వాయర్ భూ నిర్వాసితులను రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటున్నారని అనడం వారి అవివేకానికి నిదర్శనమని అన్నారు. 10 నెలలు గడుస్తున్న మిగిలిన ప్యాకేజీ ఇవ్వలేదని టిఆర్ఎస్ నాయకులు అంటున్నపుడు నిర్వాసితులను అన్ని విధాలుగా ఆదుకున్నామని ప్రగల్భాలు పలకడం ఎందుకని ప్రశ్నించారు. అబద్ధపు, అసత్యపు మాటలు చెప్పి మల్లన్న సాగర్ ప్రజలను మభ్య పెట్టడం లేదని, గత అసెంబ్లీ ఎన్నికల్లో బెదిరించి ఓట్లు వేయించుకొని మభ్యపెట్టింది మీరే అన్నారు. మా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు.

# విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిన గత సర్కార్

**- రేవంత్ సర్కార్ విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తుంది - యువత ఉపాధి కల్పనకు కంకణం కట్టుకున్న కాంగ్రెస్ సర్కార్**

**- గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్**



గజ్వేల్ మేజర్ న్యూస్ :– తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వ హయాంలో విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయడం జరిగిందని, స్కూల్లలో కనీస సౌకర్యాలతో పాటు ఉపాధ్యాయ నియామకాలు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిందని మండిపడ్డారు. కానీ రేవంత్ సర్కార్ వచ్చిన తర్వాత ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీకి కంకణం కట్టుకొని టెట్టు, డిఎస్సి నిర్వహించి ఆలస్యం చేయకుండా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. అలాగే ఇరవై ఐదు ఎకరాల స్థలంలో సకల హంగులతో అంతర్జాతీయ ప్రమాణాల తో కూడిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను బడుగు బలహీన వర్గాల పిల్లల చదువులకై నాణ్యమైన విద్యతోపాటు క్రీడ నైపుణ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వటమే కాకుండా అన్ని వర్గాల పేద పిల్లలు చదువుకునే విధంగా ప్రోత్సహించాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతుంది పేర్కొన్నారు. అలాగే గత ప్రభుత్వం గ్రూప్స్ ఎగ్జామ్స్ ఎప్పుడు కూడా సరిగా నిర్వహించ లేకపోయిందని అన్నారు. పేపర్ లికెజ్ చేయడం, కోర్టుల్లో కేసులు వేయించి వాయిదాలు వేయించడం, నిరుద్యోగ యువత జీవితాలతో చేలగాటం ఆడిందనీ విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ ఇదే రేవంత్ సర్కార్ వచ్చిన తర్వాత ప్రజా ప్రభుత్వంలో అన్ని షెడ్యూల్ ప్రకారం అన్ని ఎగ్జామ్స్ నిర్వహిస్తుంటే దానిని చూసి ఓర్వలేక గ్రూప్ వన్ ఎగ్జామ్ పై ప్రతిపక్షాలు రచ్చ చేయడం చూస్తుంటే వారికి తెలంగాణ యువతపై ఉన్న గౌరవం అర్థమవుతుందనీ,మీ పద్ధతి ఇలాగే కొనసాగితే తెలంగాణ యువత మీకు తగిన బుద్ధి చెబుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ నరసింహారెడ్డి, పట్టణ కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, గుంటుకు శ్రీను, బలగౌడ్, ప్రభాకర్, దప్పు గణేష్, శ్రావణ్, సమీర్ తదితరులు పాల్గొన్నారు

# ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించిన పోలీసులు



చేర్యాల మేజర్ న్యూస్: పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని చేర్యాల ఎస్ఐ నిరేష్, మద్దూర్ ఎస్ఐ షేక్ మహబూబ్, సిబ్బందితో కలసి ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు పోలీసులు నిర్వహిస్తున్న విధుల గురించి, పోలీస్ స్టేషన్ ఫంక్షన్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ రూమ్, రైటర్ రూమ్, లాకప్, రిసెప్షన్, మరియు పోలీసులు ఉపయోగిస్తున్న ఆయుధాల గురించి, నూతన చట్టాలు, టెక్నాలజీ విద్యార్థినీ విద్యార్థులకు మంగళ వారం రోజున అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ అమ–రవీరుల త్యాగాల ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని సైబర్ నేరాల వలలో పడకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీసులు ప్రజల ధనమాన ప్రాణ రక్షణ గురించి ఎల్లవేళలా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రజలకు ఏదైనా రక్షణ అవసరం ఉంటే పోలీసుల సహాయం కావాలనుకుంటే వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని తెలిపారు.

# దుబ్బాక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఓపెన్ హౌస్ కార్యక్రమన్ని నిర్వహించిన ఎస్ ఐ గంగరాజు

దుబ్బాక మేజర్ న్యూస్: పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని దుబ్బాక ఎస్ఐ గంగరాజు, సిబ్బందితో కలసి ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు పోలీసులు నిర్వహిస్తున్న విధుల గురించి, పోలీస్ స్టేషన్ ఫంక్షన్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ రూమ్, రైటర్ రూమ్, లాకప్, రిసెప్షన్ పోలీసులు ఉపయోగిస్తున్న ఆయుధాల గురించి, నూతన చట్టాల గురించి, టెక్నాలజీ గురించి, విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ గంగరాజు మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాల ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని సైబర్ నేరాల వలలో పడకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీసులు ప్రజల ధనమాన ప్రాణ రక్షణ గురించి ఎల్లవేళలా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రజలకు



ఏదైనా రక్షణ అవసరం ఉంటే పోలీసుల సహాయం కావాలనుకుంటే వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని తెలిపారు.

# ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య వైఖరి తగదు

**మెదక్ జిల్లా ఉద్యోగుల ఐకాస చైర్మన్ దొంత నరేందర్**




మెదక్ ప్రతినిధి మేజర్ న్యూస్ ఉద్యోగులకు సహజంగా రావలసిన ఐదు విడతల కరువు భత్యం, అన్ని రకాల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని మెదక్ జిల్లా ఉద్యోగుల ఐకాసా చైర్మన్ దొంత నరేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లో ఉద్యోగుల ఐకాస ఆధ్వర్యంలో సమస్యల సత్వర సాధనకై భోజన విరామ సమయ ధర్నా చేశారు. నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలకనుగుణంగా ద్రవ్యోల్బణం ఆధారంగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి కరువు భత్యం పెరగడం సహజం, కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు కరువు బత్యం ప్రకటించిన అనంతరం అదే క్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అనుసరించడం ఆనవాయితీ, కానీ కేంద్ర ప్రభుత్వం క్రమం తప్పకుండా కరువు భత్యం ప్రకటిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఐదు విడతల కరువు భత్యం దీర్ఘకాలంగా ప్రకటించకపోవడం శోచనీయమని అన్నారు. కరువు భత్యం ప్రకటించాలని ఉద్యోగుల నినాదాలతో కలెక్టరేట్ ప్రాంగణం దద్దరిల్లిపోయింది. ఈనెల 26న జరిగే మంత్రివర్గ సమావేశంలో ఐదు విడతల కరువు భత్యంతోపాటు ఉద్యోగుల అన్ని రకాల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని, అదేవిధంగా ఎన్నికల సమయంలో ఉద్యోగులకు ఇచ్చిన హామీలు న్యాయంగా చేకూర్చే ప్రయోజనాలు నగదు రహిత ఆరోగ్య కార్డులు, పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ, ఒప్పంద మరియు పొరుగు సేవల ఉద్యోగుల క్రమబద్ధీకరణ వంటి అంశాలు నెరవేర్చే విధంగా మంత్రివర్గ సమావేశం నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. రెండున్నర సంవత్సరాల కాలంగా కరువు భత్యం, ఉద్యోగులు దాచుకున్న సొమ్ము జిపిఎఫ్ అనేక రకాల పెండింగ్ బిల్లుల ఆలస్యం కారణంగా ఉద్యోగులు మనోవ్యధకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య ధోరణి వీడనాడాలన్నారు.

# మండల సభకు గైర్హాజరయితే చర్యలు తప్పవు

**- పంచాయతీ కార్యదర్శులు సమయపాలన పాటించాలి- నంగునూరు మండల సభలో స్పెషలాఫీసర్, డిపిఓ దేవకీదేవి**

మేజర్ న్యూస్,నంగునూర్: ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని పంపిణీ చేస్తున్న సురక్షిత మైన మిషన్ భగీరథ నీళ్లు అందరికీ అందేలా చూడాలని మండల ప్రత్యేక అధికారి డిపిఓ దేవకి దేవి అన్నారు. మంగళవారం జరిగిన నంగునూరు మండల సర్వసభ్య సమావేశం పాల్గొని ఆమె మాట్లాడారు. స్వచ్ఛమైన నీటిని ప్రజలకు అందించి ఆరోగ్యవంతంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది స్థానికంగా ఉండి దోమల నివారణ కు చర్యలు చేపట్టాలన్నారు. ఉదయం ఆరు గంటలకే గ్రామాల్లోకి వెళ్లి ప్రజలకు అందుతున్న సేవల్లో భాగంగా తాగునీరు, విద్యుత్ సరఫరా, తడి పొడి చెత్త వేరుచేసి సరైన పద్ధతిలో పాటించినట్లయితే ఎలాంటి వ్యాధులు రావన్నారు. అధికారుల పాలనలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైన చర్యలు తప్పవని ఆమె తెలిపారు. మిషన్ భగీరథ నీళ్లు రానప్పుడు ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ప్రజలు వాడే నీళ్లను క్లోరినేషన్ తప్పనిసరి చేయాలన్నారు అలా చేయకపోతే నీళ్ల విరోచనాలు అయ్యే అవకాశం ఉందని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పని చేస్తూ మరుగుదొడ్లు నిర్మించాలన్నారు. జనాలు ఎక్కువ ఉండే ప్రాంతంలో సులబ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు స్థానికంగా ఉండేలా చూడాలని ఎంపీడీవోను ఆదేశించారు. 100శాతం ఇంటి పన్నులు వసూలు అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. స్పెషలాఫీసర్ లకు కేటాయించిన గ్రామాల్లో గురువారం, సోమవారం తప్పనిసరి ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. మండల సమావేశంలో చర్చించిన అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఆర్ డబ్ల్యూ ఏఈ నరేష్ మాట్లాడుతూ ప్రతినెల 1, 11 ,21 తేదీలలో మాత్రమే క్లోరినేషన్ చేస్తున్నారని ఇకనుంచి ప్రతిరోజు వాటర్ ట్యాంకులను క్లోరినేషన్ చేయాల్సిందేనని చెప్పారు. వ్యవసాయ శాఖ అధికారి గీత మాట్లాడుతూ రైతులకు సంబంధించి రెండు లక్షల లోపు రుణమాఫీ అయినట్లు తెలిపారు. టెక్నికల్ సమస్యలు వచ్చిన వారి పేర్లను ప్రభుత్వానికి నివేదించినట్లు ఆమె తెలిపారు. త్వరలోనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు.ఐసీడీఎస్ సూపర్వైజర్ స్వరూప మాట్లాడుతూ నాగరాజు పల్లి గ్రామంలో అంగన్వాడి టీచర్ తో పాటు ఆయా పోస్టు ఖాళీ ఉందని తెలిపారు. అలాగే మండల వ్యాప్తంగా మరో ఎనిమిది ఆయా పోస్టులు




ఖాళీలు ఉన్నాయని వాటి భర్తీ కోసం ప్రభుత్వానికి నివేదిక పంపించడం జరిగిందన్నారు. మండలంలోని 10అంగన్వాడీ కేంద్రాలకు లకు రూ 35 వేల చొప్పున మరుగుదొడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు అయినప్పటికీ నిర్మాణ పనులు చేసేందుకు ఎవరు ముందుకు రావడం లేదని తెలిపారు.ఐకేపీ ఏపీఎం మహిపాల్ మాట్లాడుతూ ధాన్యం సేకరణలో భాగంగా గన్ని బ్యాగులు కొరత వల్ల కొనుగోలు కేంద్రాలు ఇంకా ప్రారంభం కాలేదు అన్నారు. ఈ వారంలో అన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు ఎంపీ ఓ సత్యనారాయణ మాట్లాడుతూ మండలం లో ఎల్ ఆర్ ఎస్ అప్లై చేసుకొన్న వారు సహకరించడం లేదన్నారు. ఈ విషయం లో ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత క్షేత్రస్థాయి సిబ్బంది పైనే ఉందన్నారు. ఎంపీడీవో లక్ష్మప్ప మాట్లాడుతూ జిల్లా స్థాయి అధికారి సమయానికి సర్వసభ్య సమావేశానికి హాజరైతే క్షేత్రస్థాయి సిబ్బంది ఇష్టానుసారంగా రావడం సరైన పద్ధతి కాదని ఇకనైనా తమ పద్ధతులు మార్చుకోవాలని హెచ్చరించారు. పంచాయతీ కార్యదర్శులు సమయపాలన పాటించాలన్నారు. నంగునూరు సొసైటీ చైర్మన్ కొల రమేష్ గౌడ్ మాట్లాడుతూ వరి కోతలు ప్రారంభమైనందున వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు సకాలంలో ప్రారంభించకపోవడంతో రైతులు దళారులను ఆశ్రయించి తక్కువ ధరకే ధాన్యం అమ్ముకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ సరిత, ఎంఈఓ దేశిరెడ్డి, వైద్యాధికారి డాక్టర్ సరిత, వివిధ గ్రామాల స్పెషలాఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు

## పశువులకు గాలికుంట నివారణా చర్యలు డాక్టర్ పాండ్యన్

గేదెలు,మేకలు,గొర్రెలకు,యజమానులు గాలికుంట వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని రాయికొడ్, సూర్య మేజర్ న్యూస్ పశు వైద్యాధికారి డాక్టర్ పాండ్యన్ కోరారు. మంగళవారం నాడు రాయికొడ్ మండల పరిధిలో ఉన్న జంబిగి (కే) గ్రామములో 104 ఆవులకు, ఎడ్లకు, లెగలకు 43 గేదెలకు దుడలకు గాలికుంట నివారణ టికల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించి పాడి పశువులకు నివారణ టికలను ఇవ్వడం జరిగింది. గాలికుంట వ్యాధి లక్షణాలులి



గాలికుంట వ్యాధి సూక్ష్మక్రిముల వల్ల వస్తుందని రాయికొడ్ మండల పశువు వైద్య అధికారి డాక్టర్ పాడ్యన్ తెలిపారు. ఈ వ్యాధి సోకిన పశువులు 24 గంటలోగా చిక్కిపోయి అల్సర్లను గురైతయాన్నారు. 2 నుంచి 6 రోజుల వరకు జ్వరం తీవ్రంగా ఉంటుందని అన్నారు. ఈయొక్క కార్యక్రమములో రాయికొడ్ మండల పశువు వైద్య అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలని

## : కలెక్టర్ రాహుల్ రాజ్

### కొల్చారం మండలం రంగంపేట ప్రాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా వానాకాలం సీజన్ (2024-25) ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో భాగంగా కుల్చారం మండలం రంగంపేట ఫ్యాక్స్ కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఫ్యాక్స్, ఐకెపి, మార్కెటింగ్, శాఖల ద్వారా 497 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా ఇప్పటివరకు





ఇప్పటివరకు వరకు(255) కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, మిగిలిన సెంటర్స్ పూర్తిస్థాయిలో రాబోవు రోజుల్లో రైతులకు అందుబాటులోకి వస్తాయని వివరించారు రైతులు కాయకష్టం చేసి అహర్నిశలు కష్టపడి వరి పంటను పండిస్తారని, రైతుకు భరోసా కల్పిస్తూ మద్దతు ధర కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా దాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని, అన్నారు. ఈ నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్న, దొడ్డు రకానికి వేర్వేరుగా రికార్డులను సరైన విధంగా నిర్వహించాలని, మూమెంట్ ప్లాన్ రిజిస్టర్ లను సన్న, దొడ్డు రకానికి వేరుగా నిర్వహించాలన్నారు. ఈ రిజిస్టర్ లలో రైతు పేరు, ఫోన్ నంబర్, సమయం, స్థలం, రైతు సంతకం తప్పనిసరిగా తీసుకోవాలని, ప్రతి కేంద్రానికి దొడ్డు రకానికి ఒ%చీ%(ఇ %-% కోర్సు) 1, 2, 3, 4...అని, సన్న రకానికి ఒ%చీ(ా -% సన్నాలు) 1, 2, 3, 4.... అని ఇలా కోడ్ ను కేటాయించామన్నారు. ఈ కోడ్ ను ప్రతి ధాన్యం బస్తాలపై ఉండాలని, దీనిని ప్రతి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు కచ్చితంగా పాటించాలని, దొడ్డు రకానికి పచ్చ దారం, సన్న రకానికి ఎర్ర దారం ఉండాలని, ఏఈఓలు ప్రతి కొనుగోలు కేంద్రాలను సందర్శించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటిసారిగా ప్రతిష్టాత్మకంగా సన్న రకం ధాన్యంపై రూ. 500 బోనస్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ బోనస్ 48 గంటల్లో (రెండు రోజుల్లో) రైతుల అకౌంట్ లలోకి జమ అవుతుందన్నారు. ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలని, నిర్దేశించిన విధంగా కొనుగోళ్లు చేయాలని సూచించారు. నిర్దేశించిన బరువుకంటే ఎక్కువ ఎట్టి పరిస్థితుల్లోనూ చేయవద్దని ఆయన స్పష్టం చేశారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా, తేమ శాతం 17 ఉండేలా చూసుకుని, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ కేంద్రాలకు తరలించాలని సూచించారు. ప్రభుత్వం సన్న రకం రకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 2320, దొడ్డు రకం రూ2,300 ధర నిర్ణయించినందని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల్లో వాతావరణ అసమతుల్యతను దృష్టిలో ఉంచుకుని తప్పనిసరిగా టార్పాలిన్లు, అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. మెదక్ జిల్లాలో రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైస్ మిల్లర్ నుంచి 28 లక్షల గన్ని బ్యాగ్స్, గోడౌన్స్ నుంచి 3 లక్షల నూతన గన్ని బ్యాగ్స్ అందుబాటులో ఉంచామన్నారు. ఇంకా కొనుగోలు కేంద్రాలకు అవసరమాకు గన్ని బ్యాగ్స్ కొరకు ప్రభుత్వానికి నివేదించడం జరిగిందని ప్రణాళిక బద్ధంగా అందుబాటులో ఉంచుతామన్నారు. జిల్లాలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈ వానాకాలం పంట కొనుగోళ్ల ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ కొనుగోలు కేంద్రాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ కి అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలి

## పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షులు కోణం విఠల్

పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్ : ఆదిలాబాద్ నిజాంబాద్ కరీంనగర్ మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు కోసం అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షులు కోణం విఠల్ పేర్కొన్నారు.. మంగళవారం పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదు కొరకు ఆన్లైన్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చన్నారు.. డిగ్రీ ఒరిజినల్ మెమో.. లేదా ప్రొవిజల్ సర్టిఫికెట్.. ఓటర్ ఐడి కార్డు.. పాస్పోర్ట్ సైజ్ ఫోటో.. ఆధార్ కార్డ్ ఫోన్ నెంబర్ . ఇమెయిల్ ఐడి లతో కూడిన దరఖాస్తు ఫారాన్ని నింపి నమోదు చేసుకోవాలన్నారు.. అర్హులైన వారు తమ దరఖాస్తులను పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో సమర్పించాలన్నారు.. వారి యొక్క ఎమ్మెల్సీ ఓటు హక్కును ఆన్లైన్ ద్వారా నమోదు చేస్తామని ఆయన




వివరించారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు శ్రావణ్ కుమార్.. బొగుడాల కృష్ణ సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు..

# తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోళ్లు చేయాలి

### వర్షానికి కొట్టుకుపోయిన ధాన్యానికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి -మెదక్ మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి

మెదక్ ప్రతినిధి మేజర్ న్యూస్ . అకాల వర్షాలకు తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోళ్లు చేపట్టేలా చర్యలు తీసుకుని రైతులను ఆదుకోవాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. మెదక్ పట్టణ పరిధిలోని ఔరంగాబాద్, ఔరంగాబాద్ తండా, అవుసుల పల్లి లో అకాల వర్షానికి ఆరబెట్టిన ధాన్యం, తడిసిన ధాన్యం రాశులను మంగళవారం ఉదయం సందర్శించి పరిశీలించారు. తడిసిన మొలకెత్తిన చివరి గింజవరకు ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి రైతులకు న్యాయం చేయాలని కోరారు ఆమె వెంట మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ జగపతి మెదక్ ఒకటో వార్డు కౌన్సిలర్ లీమరి కిషోర్ కౌన్సిలర్ జయరాజు తదితరులు ఉన్నారు



### మాదారం బీటీ రోడ్డు పరిశీలించిన ఆర్ అండ్ బి అధికారులు



జిన్నారం మేజర్ న్యూస్: జిన్నారం మండలం మాదారం సర్వీస్ రోడ్డును ఆర్ అండ్ బి అధికారులు మంగళవారం స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. కంకర క్రషర్ల టిప్పర్ల రాకపోకలతో రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిందని మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో కంకర క్రషర్ల వాహనాలను రోడ్డుపై తిరగనియ్యకుండా ఒత్తిడి తీసుకురావడంతో యాజమాన్యం ముందుకు వచ్చి మరమ్మత్తు నిర్వహణకు సహకరిస్తుందని తెలిపారు. ఈ మేరకు గుంతల మయంగా మారిన రోడ్డును ఆర్ఎండి ఈ ఏఈ లు పరిశీలించారు. త్వరలోనే మరమ్మత్తు పనులను ప్రారంభిస్తామని స్థానిక నాయకులకు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### పెద్ద శంకరంపేటలో పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ




పెద్ద శంకరంపేట్, మేజర్ న్యూస్ : పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా పెద్ద శంకరంపేటలో అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి.. పేట శంకర్ ఎస్సై ఆధ్వర్యంలో మంగళవారం పోలీస్ స్టేషన్ నుండి సైకిల్ ర్యాలీ నిర్వహించారు.. పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు.. ఈ కార్యక్రమంలో పెద్ద శంకరంపేట ఎస్సై శంకర్.. అల్లాదుర్గం ఎస్సై ప్రవీణ్ రెడ్డి.. రేగోట్ టేక్మాల్ ఎస్సైలు.. పేట ఏఎస్ఐ సునీత.. పోలీస్ సిబ్బంది శంకర్ అంజలి సుధీర్ రాజు రమేష్ మల్లేశం. యువకులు. తదితరులు పాల్గొన్నారు..

# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

### దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



మిరుదొడ్డి ,మేజర్ న్యూస్: మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకారం ద్వారా వడ్ల కొనుగోలు కేంద్రాన్ని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి , పి ఏ సి ఎస్ చైర్మన్ రాజలింగారెడ్డి సోమవారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన పంట చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. దళారులను నమ్మకుండా ప్రభుత్వ కేంద్రాలలో వరి ధాన్యాన్ని అమ్ముకోవాలని రైతులను కోరారు. సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మద్దెల రాజేశం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, తాజా మాజీ ఎంపీపీ గజ్జల సాయిలు, మాజీ ఏఎంసీ చైర్మన్ నేరెళ్ల భూమా గౌడ్, పి ఏ సి ఎస్ డైరెక్టర్లు, అల్వాల్ మాజీ సర్పంచు కిష్టయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు భూపాల్ గౌడ్, సారంగ సురేష్, మిద్దె మహేష్, మహేందర్ రెడ్డి, బాలు, బాత్తే వెంకటేశం, సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతే రాజు కావాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

-తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది -కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజలహరి కృష్ణ

సిద్దిపేటరూరల్,మేజర్ న్యూస్: రైతే రాజు కావాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిన్న గుండవెల్లి, ఇర్కోడ్, బుస్సాపూర్, తోర్నాల గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ఎంపీడీవో మురళీధర్ శర్మ, డిప్యూటీ తాసిల్దార్ రాజేశం, ఏపీఎం విజయనిర్మల లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ పంట చేతికి వచ్చి దానిని అమ్ముకునే సమయంలో అకాల వర్షాలు పడడం దారుణమని, అయినప్పటికీ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యం తడిసినప్పటికీ తమ ప్రభుత్వం ఆ ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని అన్నారు. రైతులు ప్రతిపక్షాల ఉచ్చులో ఇరుక్కోవద్దని, తమ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం అని రైతుల కోసం రుణమాఫీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మరో వారం పది రోజుల్లో ఇందిరమ్మ కమిటీలు తుదిదశకు చేరుకుంటాయని, ఆ కమిటీల ద్వారా ప్రభుత్వానికి సంబంధించిన అన్ని పథకాలను అమలు చేస్తామని, గత ప్రభుత్వంలో మంజూరై, మధ్యలో ఆగిపోయిన ఇండ్లకు సైతం ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా సహాయాన్ని అందించనున్నట్లు తెలిపారు.ఇటీవల కురిసిన అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు అధైర్య పడద్దని తెలిపారు. ఈ విషయంపై ఫోన్లో జిల్లా కలెక్టర్ తో మాట్లాడి తడిసిన ధాన్యము కూడా కొనుగోలు చేసేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరగా కలెక్టర్ మనూ



చౌదరి ఐఏఎస్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న గుండవెల్లి గ్రామ ప్రత్యేక అధికారి సౌమ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గరిపల్లి రాములు, తాజా మాజీ సర్పంచ్ సదాశివరెడ్డి, మాజీ ఎంపిటిసి బాబు, మాజీ ఉప సర్పంచ్లు మహేశ్వర్ రెడ్డి, స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూజల గోపికృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అంజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పుల్లూరు కనకయ్య, శివ, మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహేందర్ రెడ్డి, అంజిరెడ్డి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సీసీలు, సిఏలు, వివో లీడర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద శంకరంపేట లో ఉపాధ్యాయుల నిరసన




పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : . ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఐదు డిఏ ల ను వెంటనే విడుదల చేయాలని తపస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన పిలుపుమేరకు పెద్ద శంకరంపేటలో మంగళవారం ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు.. నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు.. ఇతర అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో తపస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుజరి రవి కాన్సిరామ్ జాదవ్.. ఆయా ఉపాధ్యాయ సంఘాల నాయకులు రాజేశ్వర్ మారుతి . రాణి భారతి ఉషారాణి. సుధీర్ రాధాకృష్ణ గోపి ప్రసన్న సాయ గౌడ్ అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## కుమ్మరి సంఘం భవనం నిర్మాణం కోసం శంకుస్థాపన

దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



మిరుదొడ్డి , మేజర్ న్యూస్: మండల కేంద్రంలో కుమ్మరి సంఘం భవన నిర్మాణం కోసం దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి సోమవారం రోజున భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిరుదొడ్డి మండల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. భవన నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు ఇచ్చినందుకు కుమ్మరి సంఘం సభ్యులు చెరుకు శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, మండల అధ్యక్షులు మద్దెల రాజేశం, తాజా మాజీ ఎంపీపీ గజ్జల సాయిలు, మాజీ ఏఎంసీ చైర్మన్ భూమా గౌడ్, తాజా మాజీ సర్పంచ్ అల్వాల కిష్టయ్య, కాంగ్రెస్ నాయకులు భూపాల్ గౌడ్, సారంగ సురేష్, మహేందర్ రెడ్డి, మిద్దె మహేష్, మహేందర్ రెడ్డి, బాలు, బాల్తే వెంకటేశం, సురేందర్ రెడ్డి, మిరుదొడ్డి గ్రామ అధ్యక్షుడు సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు కుమ్మరి సంఘం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రశ్నించడమే ప్రగతికి సోపానం

## గీతం చర్చాగోష్ఠిలో వక్తలు

పటాన్ చెరు మేజర్ న్యూస్..ఏదైనా తెలియని అంశం గురించి అడిగి తెలుసుకోవాలని, ప్రశ్నించే తత్త్వం ఆలోచనను పెంపొందించి, పురోగతికి తోడ్పడుతుందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్-లోని ట్రైనింగ్ అండ్ కాంపిటెన్స్ క్రాఫ్టర్స్ (టీసీడీ) ఆధ్వర్యంలో 'పని యొక్క భవిష్యత్తును రూపొందించడం: బహుళ విభాగ నైపుణ్యాలు, జీవితకాల అభ్యాసం, వ్యక్తిగత గుర్తింపు' అనే అంశంపై మంగళవారం చర్చాగోష్ఠిని నిర్వహించారు. ఇందులో గీతం పూర్వ విద్యార్థులతో సహా విభిన్న పరిశ్రమ అనుభవం ఉన్న వ్యక్తులు పాల్గొన్నారు. బహుళ విభాగ నైపుణ్యాల ప్రాముఖ్యతను గురించి ప్రస్తావిస్తూ, సాంకేతిక పురోగతులు అన్ని పరిశ్రమలను పునర్నిర్మిస్తున్నాయని, రంగంతో సంబంధం లేకుండా విభిన్న సామర్థ్యాలను



అవలంబించడం చాలా అవసరమని హెచ్ఆర్ కన్సల్టెంట్ నేహా గుప్తా అన్నారు. విద్యార్థులు ధోరణులను గుడ్డిగా అనుసరించవద్దని, ఉపాధిని పెంపొందించే నైపుణ్యాలను పొందడంపై దృష్టి పెట్టాలని ఎర్నెస్ట్ అండ్ యంగ్ (ఈవై) ఇండియా కన్సల్టెంట్, గీతం పూర్వ విద్యార్థి శ్రీహర్ష సూచించారు. బీటెక్ (ఈసీఈ) చదివిన తాను క్లౌడ్ కంప్యూటింగ్-కి మారిన తన అనుభవాన్ని హిటాచీ వంటారాలో అడ్వాన్స్డ్ క్లౌడ్ కన్సల్టెంట్, గీతం పూర్వ




విద్యార్థిని ఐశ్వర్య భాస్కరభట్ట వివరించారు. కొత్త వాటిని నేర్చుకోవాలనే తపన, ప్రశ్నించే తత్త్వం, జీవితకాల అభ్యాసాలు వ్యక్తి ఎదుగుదలకు తోడ్పడతాయన్నారు.కార్పొరేట్ ఉద్యోగాన్ని వదిలి సొంత కన్సల్టింగ్ సంస్థను స్థాపించడానికి జరిగిన పరివర్తనపై మూవ్-మెంట్స్ కన్సల్టింగ్ వ్యవస్థాపకుడు, డెలాయిట్ పూర్వ ఉపాధ్యక్షుడు దీపక్ లాల్ మాట్లాడుతూ, నైపుణ్యాలను నేర్చుకోవడం, వాటిని వ్యక్తిగత బ్రాండింగ్-లోకి అనువదించడం, అవకాశాలు వచ్చినప్పుడు వాటిని గుర్తించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. పరివర్తన ఒక్క రోజులో జరగదని, విద్యార్థులు సరైన దిశలో అవకాశాల కోసం అప్రమత్తంగా ఉండాలని శ్రీహర్ష సూచించారు. వ్యక్తిగత బ్రాండ్-ను పెంచుకోవడానికి లింక్డ్ఇన్ మంచి వేదికని నేహా అభిప్రాయపడ్డారు.

సాఫ్ట్ స్కిల్స్, నెట్-వర్కింగ్-లకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఇది వారి కెరీర్-పై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందని ఐశ్వర్య అన్నారు. విద్యార్థులు తమ సొంత వెంచర్లు ప్రారంభించడానికి వెనుకాడవద్దని, ప్రాథమిక అంశాలపై మంచి అవగాహనను ఏర్పరచుకోవాలని విద్యార్థులను ఆమె ప్రోత్సహించారు. ఈ సందర్భంగా వారు సంధించిన పలు ప్రశ్నలకు ప్యానలిస్టులు సందర్భోచిత జవాబులిచ్చి ఆకట్టుకున్నారు.బీటెక్ విద్యార్థులు బి.వంశిక సాయి, ఎం.అక్షిత ఈ చర్చాగోష్ఠిని సమన్వయం చేయగా, డాక్టర్ రూత్ జర్ధోమాని హౌజెల్ వందన సమర్పణ చేశారు. టీసీడీ డైరెక్టర్ డాక్టర్ రొజీనా మాథ్యూ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, జీసీజీసీ డైరెక్టర్ డాక్టర్ మమతారెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రమాకాంత్ బాల్, టీసీడీ ఇంటర్న్లు వై.వైష్ణవ్ కీర్తి, సంప్రీత్ పార్శి, వి.వైష్ణవి, పలు విభాగాల విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## విద్యుత్ షాక్ బారిన పాడిన విద్యార్థులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

మెదక్ ప్రతినిధి మేజర్ న్యూస్ :హవెలిఘనపూర్ ఘనపూర్ మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ జ్యోతి పూలె గురుకుల పాఠశాలలో మంగళవారం ఉదయం విద్యార్థులకు విద్యుత్ షాక్ తగిలిన విషయం తెలుసుకున్న మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి మెదక్ పట్టణంలోని పల్స్ హాస్పిటల్ కు చేరుకొని విద్యుత్ షాక్ కు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నలుగురు విద్యార్థులను పరామర్శించారు.ప్రమాదం ఎలా జరిగిందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు రజిత, వసంత, అనుష్క, గాయత్రి లు మాట్లాడుతూ పాఠశాలలో సార్ ఇనుప రాడ్ పాతుతుండగా సారుకు హెల్ప్ చేద్దామని మేము వెళ్ళాము కానీ ప్రమాదవశాస్తూ ఇనుప రాడ్ విద్యుత్ తీగలకు తాకి షాక్ వచ్చి చేతులకు గాయాలైనట్లు తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గారు డాక్టర్ భానుచందర్ తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అదేవిధంగా పాఠశాల ప్రిన్సిపాల్ తో మాట్లాడుతూ ఏదైనా వర్క్ ఉంటే పాఠశాలలో వర్కర్లను పెట్టి చేయించాలని సూచించారు. పిల్లలతో పని చేయించవద్దని



హెచ్చరించారు. వీరి వెంట మెదక్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి,తాజా మాజీ జడ్పీ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి, మెదక్ హవెలిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్,సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మోహన్, శ్రీనివాస్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల వ్యవస్థాపకుడు ఎస్ఆర్ శంకరన్‌కు నివాళులు



బెజ్జంకి,సూర్యన్యూస్:దమండల కేంద్రంలోని స్వేరోస్ కార్యాలయం వద్ద స్వేరోస్ నెట్ వర్క్ జిల్లాధ్యక్షుడు ఉప్పులేటి బాబు అధ్వర్యంలో గురుకులాల వ్యవస్థాపకుడు ఎస్ఆర్ శంకరన్ జయంతి దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు.అయన చిత్రపటానికి స్వేరోస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.బర్ల శంకర్,బిగుల్ల మోహన్, కాంపెల్లి నరేష్,ఉప్పులేటి శ్రీనివాస్,బెజ్జంకి శ్రీనివాస్,బెజ్జంకి రాజేందర్,జనగాం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నిఘానేత్రాల పనితీరుతో ఉద్యోగుల కార్యాలయ సమయపాలనలో సమూల మార్పులు

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్..జిల్లాలో సమీకృత కలెక్టరేట్ కార్యాలయం మొదలు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు సీసీటీవీ కెమెరాల ఏర్పాటు ద్వారా అధికారులు సిబ్బంది సమయపాలన పాటించడంతోపాటు శాఖల పనితీరు మెరుగు పడటానికి అవకాశాలు మెండుగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల కార్యాలయాలను కలెక్టర్ పరిశీలించారు జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం, జిల్లా పౌరసరఫరాల శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యాలయాలను పరిశీలించి శాఖల పనితీరును సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మహిళా సమైక్య ద్వారా ఏర్పాటుచేసిన క్యాంటీన్ పరిశీలిస్తూ కలెక్టర్ కార్యాలయానికి వస్తున్న అధికారులు ప్రజలకు నాణ్యమైన భోజనం అందించాలని క్యాంటీన్ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సీసీటీవీల ఏర్పాటు చేయడంతో పాటు సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో సిసిటీవీల సర్వలెన్స్ కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.సిబ్బంది సమయపాలన, శాఖల పనితీరుపై ఆకస్మికంగా సందర్శించడం జరుగుతుందని జిల్లాలో సమర్థవంతమైన పాలనే లక్ష్యంగా ముందుకు పోతున్నామని ప్రతి ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అధికారులు కార్యాలయాలకు సమయపాలన పాటించేలా ఆదేశాలు జారీ చేస్తూనే సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో , అన్ని మండలాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ ,ఏరియా ఆసుపత్రులలో సీసీటీవీ కెమెరాలు



ఏర్పాటు చేయడం జరిగిందని, కలెక్టర్ చాంబర్లో కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. ఏ ఒక్క అధికారి విధులలో అలసత్వం వహించిన సహించేది లేదని అధికారులకు ప్రత్యేక సమావేశాలు ద్వారా పాలనపై ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేయడంపై కార్యాలయ వివిధ శాఖల అధికారుల పనితీరుపై అవగాహన కల్పించామన్నారు. శాఖల వారీగా యాక్షన్ ప్లాన్ తయారు చేయడం, శాఖల పనితీరులో గత సంవత్సరానికి ఇప్పటికీ వ్యత్యాసాన్ని గమనించడం జరుగుతుందన్నారు. ఈ ఆఫీస్ విధానం ద్వారా ప్రతి ఫైలు అందించే విధంగా అధికారులకు పలు సూచన చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఈడియం సందీప్, సీసీటీవీ కెమెరాల టెక్నీషియన్ కాశీం సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రవేట్ విద్యా సంస్థల ఉపాధ్యాయులతో ముఖ ముఖి...

పటాన్ చేరు మేజర్ న్యూస్...పటాన్ చేరు మండలంలోని ప్రవేట్ విద్యా సంస్థల ఉపాధ్యాయులతో ముఖ ముఖి కలిసి తమ విలువైన ఓటు సేవ చేసే మీ సేవకుడిగా ఉండే నాకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించగరని ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయులకు కూడా ఓటర్ నమోదు యొక్క ఆవశ్యకతను తెలుసుకోవాలి. అదే విధంగా ఏ విధంగా ఓటర్ నమోదు చేసుకోవాలో కూడా తెలుసుకోవాలి ఓటు యొక్క ప్రాధాన్యతని గుర్తించాలని వివరించారు. మీ అందరికి కూడా నా వాయిస్ ఏంటంటే నన్ను మీరందరూ ఓటు వేసి, ఆశీర్వదించి, ఎమ్మెల్సీగా గెలిపించి పెద్దల సభకి పంపిస్తే ప్రైవేటు విద్యా సంస్థలలో పనిచేస్తున్నటువంటి బోధన, బోధనేతర సిబ్బందికి 10 లక్షల రూపాయల ఆరోగ్య భీమా మరియు జీవిత బీమా వచ్చేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తోటి చర్చిస్తానని తెలియజేశారు.ట్రస్మా కుటుంబ సభ్యుడిగా నన్ను గుర్తించ%శీ%డి , మీ వాడిని గెలిపించుకోండి , మీరు వేసి ఓటు మీకు 6 సం. రాలు సేవకుడిగా ఉంటానన్ని మాట ఇస్తున్నా కరోనా సమయం లో కేసీఆర్ ప్రభుత్వం తో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న నేను కరోనా కష్ట సమయం లో ప్రేవేట్ ఉపాధ్యాయులకు 25 కేజీల సన్న బియ్యం మరియు 2000 రూపాయలు రాష్ట్ర మొత్తం ఇపించడం జరిగింది . ప్రశ్నించే వారికి అవకాశం ఇవాలి అని కోరడం జరిగుంది.ఉద్యోగులు రిటైర్ అయ్యేవరకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రావట్లేదు వాటి పైన కూడా ప్రత్యేక శ్రద్ధ చూపుతానని తెలియజేశారు. అలాగే ఫీజు రీయంబర్స్మెంట్ విషయములో అనేక రకాలైన ఇబ్బందులని యాజమాన్యాలు ఎదుర్కొంటున్నాయి.అదేవిధంగా విద్యార్థులకు



కూడా ఉపకార వేతనాలు అందక వారు కూడా అనేక రకాలైనటువంటి ఇబ్బందులని ఎదుర్కొంటున్నారు. మరి అటు యాజమాన్యాలకు, ఇటు విద్యార్థులకు వెంటనే స్కాలర్షిప్స్ అందేలా కృషి చేస్తానని తెలియజేశారు ఇప్పటివరకు ఎవరైతే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమంలో తమ ఓటుని నమోదు చేసుకోలేదో వారిని వెంటనే నమోదు చేసుకోవాలని, తనకి తమ సంపూర్ణ మద్దతుని అందించాలని కోరారు.ఈ సందర్భంగా శేఖర్ రావు మాటలకి ఎంతో సంతోషించినటువంటి అక్కడి పట్టభద్రులు, పుర ప్రముఖులు స్థానికులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మేము సైతం శేఖర్ రావు తో అని నినాదాలు చేశారు తమ సంపూర్ణమైనటువంటి మద్దతును ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు తో పాటుట్రస్మా సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వెంకటేష్ , జనరల్ సెక్రెటరీ ఆంథోనీ,వర్కింగ్ ప్రెసిండెట్ ప్రమోద్ కుమార్ జాయింట్ సెక్రటరీ సతీష్ కుమార్ , గీత శేఖర్ , నాగ రమేష్ , కరస్పాండెంట్లుఅనేకమంది ఉపాధ్యాయులు, సంగారెడ్డి జిల్లా ట్రస్మా బాధ్యులు, మీడియా ప్రతినిధులు, పుర ప్రముఖులు, పట్టభద్రులు స్థానికులు వేలాది మంది పాల్గొన్నారు.

# హత్నూర ప్రభుత్వ ఆర్ ఐటీఐ లో ప్రవేశాలకు దరఖాస్తులకు అవకాశం

## దరఖాస్తు లకు చివరి గడువు ఈనెల 30 : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి..సంగారెడ్డి జిల్లాలోని హత్నూర ప్రభుత్వ ఆర్ ఐ.టి.ఐ.లో ప్రవేశాల కోసం 30 అక్టోబర్ 2024 వరకు అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యాసంవత్సరంలో మొత్తం 172 సీట్ల కు గాను 113 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ నెల 30 తేది దరఖాస్తుల కు చివరి గడువైనందున ఆసక్తి ఉన్న విద్యార్థులు తక్షణం తమ ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. హత్నూర ఆర్ ఐ టి ఐ లో ప్రాధాన్యత కలిగిన కోర్సులు ఈ టెక్నాలజీ ఆధారంగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.హత్నూర ఐ.టి.ఐలో విద్యార్థులకు వివిధ ఆధునిక (ఏటీసీ ) కోర్సులు అందించబడుతున్నాయన్నారు. అందులో మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్ (ఒక సంవత్సరం), ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నిషియన్స్ (ఒక సంవత్సరం), ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్ (ఒక సంవత్సరం), బేసిక్ డిజైనర్ అండ్ వర్చ్యువల్ వెరిఫైర్–మెకానికల్ (రెండు సంవత్సరాలు), అడ్వాన్స్ సి.ఎన్.సి. మషీనింగ్ టెక్నీషియన్ (రెండు సంవత్సరాలు),మెకానిక్ ఎలెక్ట్రిక్ వెహికల్ (రెండు సంవత్సరాలు), ఈ కోర్సులు విద్యార్థులకు ఆధునిక పరిశ్రమల అవసరాలకు తగ్గట్లు శిక్షణ అందించడం జరుగుతుందన్నారు.సాంకేతిక పరిజ్ఞానంలో శిక్షణ పొందిన విద్యార్థులకు వివిధ కంపెనీలలో ఉద్యోగాలు పొందే అవకాశం ఉంటుందని, ప్రభుత్వ రంగ సంస్థల్లో కూడా ఉపాధి అవకాశాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు.పదవ తరగతి ఉత్తీర్ణత తో ఈ కోర్సులకు అర్హతగా పరిగణించబడుతుందన్నారు.విద్యార్థులు తమ ఎస్.ఎస్.సి. మెమో, టీసీ (ట్రాన్స్ఫర్ సర్టిఫికేట్), కుల ధ్రువీకరణ పత్రం, బోనాఫైడ్,ఆధార్ కార్డు వంటి పత్రాలతో నేరుగా ఇంటర్వ్యూ కి హాజరు కావచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.అడ్మిషన్ సంబంధిత వివరాలు, ప్రాసెసింగ్ కోసం హత్నూర ప్రభుత్వ ఐ.టి.ఐ ప్రిన్సిపాల్ ను ఫోన్ నెంబర్ 9963004960 లో సంప్రదించవచ్చని తెలిపారు.

# రక్షకభట నిలయాన్ని తనిఖీ చేసిన ఎస్పీ చెన్నూరి రూపేష్




జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ మంగళవారం తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ లోని పరిసరాలు, స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల కనీస వసతులు, సిబ్బంది బ్యారెక్స్ తదితర అంశాలను ఎస్పీ పరిశీలించారు. రోజువారి పిటిషన్ లను ఆన్లైన్లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. కేసు నిమిత్తం పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. ఇన్వెస్టిగేషన్ చేసే కేసులపై, నాణ్యమైన దర్యాప్తును వేగంగా పూర్తి చేయాలని ఎస్హెచ్ఓ కు సూచించారు. కార్యక్రమంలో స్థానిక సీఐ సుధీర్ కుమార్, ఎస్సై నాగలక్ష్మి, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# నంగునూరు బంద్ ప్రశాంతం



మేజర్ న్యూస్,నంగునూర్: సికింద్రాబాద్ ముత్యాలమ్మ దేవాలయంలో ఇటీవల ఆగంతకుడు విగ్రహాన్ని ధ్వసం చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం నంగునూరు మండల లో హిందూ సంఘాల పిలుపు మేరకు బందు పాటించారు.. ఈ సందర్భంగా వర్తక,వాణిజ్య వ్యాపారస్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బందుకు సహకరించాయి. హిందూ సంఘాల నాయకులు మాట్లాడుతూ హిందూ దేవాలయాలపై ఇటీవల దాడులు చేయడం హేయమైన చర్య అని అన్నారు. కొందరు వ్యక్తులు కావాలనే కవ్వింపు చర్యలకు పాలుపడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం హిందూ ధర్మం, దేవాలయాలపై దాడులు జరిపిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటే ఇలాంటి సంఘటనలు పునరావృతం కావన్నారు.బంద్ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిద్దిపేట రూరల్ సిఐ ఎం, శ్రీను, రాజగోపాల్ పేట ఎస్ఐ ఆసిఫ్ నేతృత్వంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు,విద్యార్థులకు పరిక్షలు జరుగుతున్న సందర్భంగా బంద్ నుండీ విద్యా సంస్థలకు మినహాయింపు ఇచ్చారు, ఈ కార్యక్రమంలో హిందు సంఘాల నాయకులు చౌడ్ చెర్ల వెంకట్ రాంరెడ్డి, రజనికర్ రెడ్డి, శివ,శ్రీధర్ గౌడ్,సురేందర్ రెడ్డి, జీడిపల్లి రజనికర్ రెడ్డి, సతీశ్ గౌడ్, నరేష్,లవ్ కుమార్, సంపత్,నవీన్, కృష్ణ ప్రసాద్,తిరుపతి రెడ్డి, బలరాం, తదితరులు పాల్గొన్నారు

# కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి



మద్దూర్/మేజర్ న్యూస్ : రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అన్ని ఎవరు మోసపోకూడదు అని చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామిడీ జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం మద్దూర్ ఉమ్మడి మండలంలోని రేబర్తి గాగిలాపూర్ బైరాన్ పల్లి బెక్కల్ కమలాయపల్లి గ్రామాలలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం కల్పించే మద్దతు ధరకు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని రైతులకు సూచించారు. దళారులను నమ్మి ఎవరు మోసపోకుండా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్లు మేక మల్లేశం, నారాజు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మేక మల్లేశం, గ్రామ మాజీ ఉపసర్పంచ్ మేక మాధవి గోపాల్, సీఈవో బోయిని శ్రీధర్, కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ రెడ్డి,ఇట్టబోయిన కనక చంద్రం, సుంకోజు శ్రీశైలం, సిబ్బంది వజ్జల ఉపేందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.